


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 07 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08




# సాగర్ నుంచి శ్రీశైలం లాంచి పయనం

### కృష్ణవేణి తరంగాలపై మధురానుభూతి

### పర్యాటకుల సందడి


సాగర్ నుంచి శ్రీశైలం లాంచి పయనం ఆరంభమైంది. కృష్ణవేణి తరంగాలపై పర్యాటకులకు మధురానుభూతి. ఏడాది విరామం తర్వాత నాగార్జునసాగర్ రిజర్వాయర్ నిండుకుండలా మారి రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు చేరుకోవడంతో నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం యాత్ర గత శనివారం మొదటి యాత్ర ప్రారంభం కాగా ఒక వారం విరామం తర్వాత మళ్లీ శనివారం రెండవ యాత్రకు సిద్ధమైంది. మొదటి యాత్రకు ఆశించిన స్థాయిలో యాత్రికులు లేక యాత్రను కొనసాగించగా రెండవ యాత్రకు పబ్లిసిటీ జరగడంతో లాంచి స్టేషన్ నుంచి 80 మంది ప్రయాణికులతో లాంచి ఈరోజు బయలుదేరింది. సాగర్ జలాశయం మీదుగా తెలంగాణ పర్యాటక శాఖ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన లాంచీలో శ్రీశైలం వెళ్లేందుకు శనివారం విద్యార్థులు,పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.




నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి : సాగర్ నుంచి శ్రీశైలం లాంచి పయనం ఆరంభమైంది. కృష్ణవేణి తరంగాలపై పర్యాటకులకు మధురానుభూతి. ఏడాది విరామం తర్వాత నాగార్జునసాగర్ రిజర్వాయర్ నిండుకుండలా మారి రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు చేరుకోవడంతో నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం యాత్ర గత శనివారం మొదటి యాత్ర ప్రారంభం కాగా ఒక వారం విరామం తర్వాత మళ్లీ శనివారం రెండవ యాత్రకు సిద్ధమైంది. మొదటి యాత్రకు ఆశించిన స్థాయిలో యాత్రికులు లేక యాత్రను కొనసాగించగా రెండవ యాత్రకు పబ్లిసిటీ జరగడంతో లాంచీ స్టేషన్ నుంచి 80 మంది ప్రయాణికులతో లాంచి ఈరోజు బయలుదేరింది. సాగర్ జలాశయం మీదుగా తెలంగాణ పర్యాటక శాఖ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన లాంచీలో శ్రీశైలం వెళ్లేందుకు శనివారం విద్యార్థులు,పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఈ యాత్ర దట్టమైన నల్లమల అడవుల నడుమ కృష్ణవేణి తరంగాలపై లాంచీలో ప్రయాణం అనేది ఒక మధురమైన అనుభూతిని కలిగిస్తుంది నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం వరకు కృష్ణా నదిలో 6 గంటల పాటు సాగే సుదీర్ఘ లాంచీ ప్రయాణం ఆనందాన్ని ఆహ్లాదాన్ని పంచిస్తోంది ..మిగతా 2లో

---

## ఎన్నికల ప్రక్రియలో అంతరాయలుండొద్దు

### పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి దేవరకద్ర,చిన్న చింతకుంట, కౌకుంట్ల ..మిగతా 2లో



## అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

### ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి

### మంత్రి కొండా సురేఖ

2

బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి

## సమర్థవంతంగా ఎన్నికల విధులు చేపట్టాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, అక్షిత ప్రతినిధి : గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొన బోయే పిఓ, ఎపిఓలు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం మామడ ..మిగతా 2లో



## పేదల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి ఎనలేనిది

### అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, అక్షిత ప్రతినిధి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ ..మిగతా 2లో


## సాగర్ నుంచి శ్రీశైలం లాంచి పయనం



**మొదటి పేజీ తరువాయి...**

అనడంలో ఎటువంటి సందేహం లేదు తెలంగాణ పర్యాటక శాఖ అందుబాటులోకి తెచ్చిన ఈ యాత్ర నేడు రెండవసారి పూర్తిస్థాయి పర్యాటకులతో సిద్ధమైంది.హాపర్యాటకులను ఎంతగానో ఆకట్టుకోవడంతో సాగర్ వద్ద నేడు పర్యాటకుల సందడి నెలకొంది. ప్రతి శనివారం ఉదయం 9 గంటలకు నాగార్జునసాగర్ నుంచి లాంచీ బయలుదేరి శ్రీశైలానికి సాయంత్రం 3 గంటలకు చేరుకుంటుందని మరుసటి రోజు ఉదయం 9 గంటలకు శ్రీశైలం నుంచి బయలుదేరి నాగార్జునసాగర్ కు సాయంత్రం 3 గంటలకు చేరుకుంటుందని తెలంగాణ పర్యాటకశాఖ తెలిపింది.

## ఎన్నికల ప్రక్రియలో అంతరాయలుండొద్దు




**మొదటి పేజీ తరువాయి...**

కోయిల్ కొండ, మిడ్జిల్, హన్వాడ మండలాలకు సంబంధించి రెండవ దశ ర్యాండమైజేషన్ గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి సమక్షంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బందికి సకాలంలో నియామక ఉత్తర్వులు అందేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అంతరాయాలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. రెండవ దశ ఎన్నికలు జరిగే మండలాల్లోనీ 151 జిపిలు,1334 వార్డులకు కలిపి 20 శాతం రిజర్వ్ సిబ్బందితో కలిపి 1601 పిఓలకు, 1902 ఓపిఓలకు, మొత్తం 3503 మందికి రాష్ట్ర ఎన్నికల సంఘం టిపోల్ పోర్టల్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి ఎనలేనిది

**మొదటి పేజీ తరువాయి...**



చౌరస్తాలోని ఆయన విగ్రహానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

**ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి**

**మంత్రి కొండా సురేఖ**

**బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని... సామాజిక తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు వేస్తుందని వరంగల్ లో శనివారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. బాబాసాహెబ్ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ అవకాశం, సమాన హక్కులు అందరికీ చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువత అంబేడ్కర్ ఆలోచనలను తెలుసుకుని, ఆయన చూపించిన విద్యాసాధన మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సురేఖ తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ఉత్తులూరు అభివృద్ధి

**ఎన్నికల ప్రచారంలో**

**ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి :** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట్ మండల జుక్కల్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తులూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రావణి (భర్త సాయిలు)కు మద్దతుగా నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2 సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అర్హులందరికీ ఇళ్ల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500కు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల జారీ, వ్యక్తికి 6 కిలోల నాణ్యమైన సన్నబియ్యం వంటి పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా ఎన్నికల విధులు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**





మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. శిక్షకులు అందిస్తున్న శిక్షణ సరళిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో పిఓ ల పాత్ర కీలకమని తెలిపారు. మండలాలవారిగా పీఓలకు, ఎపిఓలకు ఎన్నికల విధులపై శిక్షణ ఇస్తున్నామని వివరించారు. పిఓలు బాధ్యతాయుతంగా తమ విధులు పూర్తిచేయాలన్నారు. పీఓలకు ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. అధికారులకు సమయపాలన, క్రమశిక్షణ అత్యంత కీలకమని చెప్పారు. ఎన్నికల విధులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో, ఖచ్చితత్వంతో నిర్వర్తించాలని వివరించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి అధికారులకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి, ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా పైఅధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులపై పీఓలకు పలు ప్రశ్నలు అడిగారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు అధికారులు జవాబులు ఇచ్చారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకల్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్స్ సేవలు ప్రశంసనీయం: వరంగల్ సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:** శాంతి భద్రతల పరిరక్షణలో హెూంగార్డ్స్ అందిస్తూ సేవలు ప్రశంసనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు.

శనివారం పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య





అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ నిర్వహించిన పరేడ్ ఆహ్వానితులతో పాటుతో పాటు పోలీస్ అధికారులకు అకర్షణగా నిలిచింది. అనంతరం విధినిర్వహణలో రాణించిన హెూంగార్డ్స్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ప్రశంస పత్రాలను అందజేయడంతో పాటు, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని అధికారులు నిర్వహించిన క్రీడల్లో రాణించిన హెూంగార్డ్కు సీపీ బహుమతి ప్రధానం చేసారు.

అనంతరం పోలీస్ కమిషనర్ హెూంగార్డ్స్ న్ను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ముందుగా హెూంగార్డ్స్ సిబ్బంది ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హెూంగార్డ్స్ సిబ్బంది పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమములో డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, అదనపు డీసీపీలు రవి, ఇతర పోలీస్ అధికారులతో పాటు హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత బాంధవుడు అంబేద్కర్

**అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన మంత్రి దామోదర రాజనరసింహాలి**



**అందోల్, అక్షిత న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డా. బి ఆర్ అంబెద్కర్ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డిలోని తన నివాసంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా బాబాసాహెబ్ జాతికి అందించిన సేవలను , అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. వారు అందించిన స్ఫూర్తి , త్యాగనిరతి ని కొనియాడారు.

## 15వ బెటాలియన్‌లో 63వ హెూంగార్డ్స్
# రైసింగ్ డే పరేడ్ ఘనంగా నిర్వహణ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం బి.గంగారం లో శనివారం నాడు 63వ హెూంగార్డ్స్ రైసింగ్ డే ను పురస్కరించుకొని,15 వ బెటాలియన్ పెరేడ్ గ్రౌండ్ నందు రైసింగ్ పరేడ్ నిర్వహించడం జరిగింది. హెూంగార్డ్స్ గౌరవ వందనం స్వీకరించి,కమాండెంట్ ఎన్.పెద్దబాబుమాట్లాడుతూ..హెూంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్ భాగమే.. ప్రజల రక్షణ, అంతర్గత భద్రతలో పోలీస్ శాఖకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ఏర్పాటైనదే హెూంగార్డ్ వ్యవస్థ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, శాంతి%-%భద్రతల పరిరక్షణలో, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ చేస్తున్న కృషికి అదనపు బలం అందించేందుకు స్వచ్ఛంద సేవా భావంతో పనిచేసే, శిక్షణ పొందిన సిబ్బందే హెూంగార్డ్స్ అని, హెూంగార్డ్స్ కూడా పోలీస్ వ్యవస్థలో భాగమని, వారి సంక్షేమానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది అన్నారు.హెూంగార్డ్స్ సిబ్బంది రోజువారీ వేతనాన్ని రూ921 నుండి రూ1000కి పెంచడం, పరేడ్ అలవెన్స్‌ను రూ100 నుండి రూ200కు పెంచడం జరిగింది. అలాగే పోలీసు సిబ్బందితో సమానంగా




రెయిన్ కోట్, ఉలెన్ జాకెట్ వంటి అవసరమైన సామాగ్రి అందించడం జరుగుతుంది. యాక్సిడెంటల్ భీమా ప్రయోజనాలు అందిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ, అసాధారణ మరణం పొందిన హెూంగార్డ్ కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయడం జరుగుతుంది, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ మెడికల్ సర్వీసుల కోసం ప్రతిపాదన పరిశీలనలో ఉందని అన్నారు. అర్హత కలిగిన హెూంగార్డ్ సిబ్బందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరుపై పరిశీలన కొనసాగుతోందని, త్వరలో కొత్త హెూంగార్డ్స్ నియామకాలు చేపట్టడానికి సన్నహకాలు జరుగుతున్నాయని అన్నారు.

సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలీస్ కానిస్టేబుళ్లకు ఏమాత్రం తీసిపోకుండా, మీకు అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించి, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన హెూంగార్డ్ సిబ్బందిని రివార్డ్స్ ద్వారా ప్రోత్సహించడం జరుగుతుంది అన్నారు. అనంతరం బెటాలియంలోనిర్వహించినటువంటి స్పోర్ట్స్ లో గెలుపొందిన వారికి మెడల్స్ తో సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎ. అంజయ్య , ఆర్ ఐ లు, ఆర్ యస్ ఐ లు ఇతర పోలీసు అధికారులు మరియు హెూంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## తోగూడెంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సుశీలకు విస్తృత ప్రచార మద్దతు



**భద్రాద్రి కొత్తగూడెం , అక్షిత ప్రతినిధి:** మణుగూరు మండలం, తోగూడెం రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన తోగూడెం సర్పంచ్ అభ్యర్థి పద్దం సుశీలకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఆమెకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు పోశం నరసింహారావు మాట్లాడుతూ ... పద్దం సుశీలను సర్పంచ్‌గా గెలిపించి గ్రామాభివృద్ధికి అవకాశమివ్వాలని కోరారు. సుశీల పేరుతో ఉన్న ఉంగరం గుర్తుకు తమ అమూల్య ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను నాయకులు అభ్యర్థించారు.

మణుగూరు మండల రైతు సంఘం మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, తోగూడెం మాజీ సర్పంచ్ బొగ్గం రజిత, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు.గ్రామంలో ప్రచారం ఉత్సాహంగా సాగగా, పార్టీ నాయకుల హాజరు అభ్యర్థి సుశీలకు బలం చేకూర్చిందని స్థానికులు పేర్కొన్నారు.

## అంబేద్కర్ లేకుంటే బానిసలుగా బతికేవాళ్లం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు బానిసలుగా బతికేవాళ్లని సామాజిక కార్యకర్త నోముల యాదగిరి అన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళ్ళు అర్పించి, అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త, రాజకీయవేత్త, గొప్ప సంఘసంస్కర్త, అంతేకాకుండా స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి అని, ఆయనకు భారతరత్న పురస్కారం అయన మరణానంతరం 1990 సంవత్సరంలో ప్రధానం చేశారు ఇది భారతదేశంలో అత్యున్నత పురస్కారం అందజేసి వారిని గౌరవించారు అని వారు అన్నారు.

## మీ ఆశీర్వాదంతో గోపరాజుపల్లి గ్రామ సమస్యలను పరిష్కరిస్తా



**వలిగొండ/ అక్షిత న్యూస్:** ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని గోపరాజు పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సలిగంజి పృద్వి అన్నారు. శనివారం ప్రతి ఇంట ఓటర్లను కలుస్తూ మన గ్రామంలో సమస్యలు వాటి అన్నింటిపై నాకు పూర్తిగా అవగాహన ఉందని మీరు పెద్ద మనసుతో ఆశీర్వదించి గెలిపిస్తే ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఆయన అన్నారు భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని ఆయన అన్నారు.

## అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బాధితుల సంబురాలు

**ఉసురు తగిలిందంటూ**
**బాణా సంచా పేల్చిన రైతులు**

**హన్మకొండ కలెక్టరేట్ వద్ద రైతుల సంబరాలు**



**వరంగల్, అక్షిత బ్యూరో:** తమ భూములకు సరైన పరిహారం అందజేయకుండా అడ్డుకున్న అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కి మా ఉసురు తగిలిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని దామెరకు చెందిన నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం రూ. 60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి రైతులను చాలా ఇబ్బంది పెట్టాడని వాపోయారు. భూ పరిహారం విషయంలో తమ వినతిని కనీసం పట్టించుకోలేదన్నారు. ఇన్ని రోజులకు తమ ఉసురు తగిలిందని గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు పేర్కొన్నారు.

ఈ రకమైన అవినీతి అధికారులు ఉండడం సమాజానికి మంచిది కాదని ఉన్నత స్థాయిలో అదనపు కలెక్టర్ స్థాయిలో ఉన్న వ్యక్తి ఈ రకమైన అవినీతికి పాల్పడడం ఏసీబీ అధికారులకు పట్టుబలడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం..

**ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు..**





**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని మక్త గ్రామ కమిటీ సభ్యులు, వివిధ కాలని వాసులు అన్నారు. గంగారం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామం లోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్వ మత సమ్మేళనానికి, పౌరుల హక్కులు, సమానత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత చూపిన బాటలో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే ప్రభాకర్, డి ప్రభాకర్, పీ రాజేష్ గౌడ్, పి నర్సింగ్ రావు, గంగారం మల్లేష్ ,గంగారం సీతయ్య, జాజేరావు శీను, రాము, గుండె రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పరిశీలన

**జిల్లా కలెక్టర్ కే. హైమావతి**

**ఎన్నికల సచావుగా జరిగేలా చూడాలి**





**దుబ్బాక అక్షిత ప్రతినిధి:** జిల్లాలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం లోని దౌల్తాబాద్,రాయపోల్ మండలాలలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లగా గుర్తించిన దౌలతాబాద్ మండలంలో 5 గ్రామాలు, రాయపోల్ మండలంలో 3 గ్రామాల పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు.

దౌలతాబాద్ మండలం లో 5 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు దొమ్మాట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,

సూరంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,దౌలతాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,ఇందుప్రియాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తిరుమలాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల మరియు రాయపోల్ మండలంలోని 3 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనాజిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని తెలిపారు. అలాగే పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఆయా ఏంపిడిఓ లను ఆదేశించారు. ఆయా అంగన్వాడి సెంటర్, పాఠశాలలోని విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. పిల్లలతో తెలుగు పద్యాలు పలికించారు. బాగా చదువుకోవాలని టీచర్ చెప్పినట్లు వినాలని పిల్లకు సూచించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.

మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ పుర్రియ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## సేవే నా రాజకీయానికి పునాది

**నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధిని కాగితాల మీద కాదు**

**ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా**

**నీర్నెముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** గ్రామం సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని నీర్నెముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశలు, అవసరాలు తీర్చేందుకు పగలు రేయి తేడా లేకుండా కష్టపడతానని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం, ప్రతి కుటుంబం అభి వృద్ధే అసలు ధ్యేయమనీ కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీర్నెముల గ్రామం ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరిస్తా అని,ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతా" అని తెలిపారు. యువత, మహిళలకు ప్రత్యేక ప్రణాళికలు ఉపాధినైపుణ్య శిక్షణలు అందచేయనున్న గోపాల్ రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సహాయక బృందాల బలోపేతం, వృద్ధులు, రైతులకు సకాలంలో ప్రభుత్వం పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారని, నమ్మకం "సేవే నా రాజకీయానికి పునాది" అని కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. తనను ఆశీర్వదిస్తే, అభివృద్ధిని కాగితాల మీదకాదు... ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా" అని కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రజల్ని కోరారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# విధి నిర్వహణలో హెూంగార్డుల పాత్ర కీలకం

**63వ హెూం గార్డుల**

**రైజింగ్ డే ఘనంగా నిర్వహణ**

**అసాధారణ కర్తవ్య నిర్వహణ చేసిన హెూం గార్డులకు ప్రత్యేక ప్రశంసలు**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**





**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** బాధ్యతయుతంగా పనిచేసే ప్రతి ఒక్క హెూం గార్డు అధికారికి నా ప్రత్యేకమైన సెల్యూట్ అని జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల అన్నారు.

ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అనేక కీలక రంగాల్లో హెూం గార్డులు పోలీస్ శాఖకు మద్దతుగా నిలుస్తూ, అంకిత భావం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవలతో సమాజానికి విశేష సేవలను అందిస్తున్నారు. హెూం గార్డుల ఈ మహెూన్నత సేవలకు గుర్తింపు తెలుపుతూ, నేడు నిర్మల్ జిల్లా సాయుధ పోలీసు కార్యాలయంలో 63వ హెూం గార్డుల రైజింగ్ డే ను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఉదయం పరేడ్‌తో కార్యక్రమాలుప్రారంభమయ్యాయి. ముందుగా హెూం గార్డులు జిల్లా పోలీసు అధికారి, డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ కి గౌరవ వందనం సమర్పించారు.



అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నివారణ, లా అండ్ ఆర్డర్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు స్పందన, అత్యవసర సేవల్లో అసాధారణ కర్తవ్య నిబద్ధతతో పని చేసే ప్రతి ఒక్క హెూమ్ గార్డు అధికారికి నా ప్రత్యేకమైన సెల్యూట్ తెలియ జేస్తున్నాను అని అన్నారు.

హెూం గార్డుల సంక్షేమం మరియు నైపుణ్యాభివృద్ధికి పోలీస్ శాఖ తరపున పూర్తి స్థాయి మద్దతు ఎప్పుడూ ఉంటుందని, ఫిట్నెస్, ఐక్యతను పెంపొందించే విధంగా హెూం గార్డు అధికారులు ఉండాలన్నారు. అనంతరం హెూం గార్డు అధికారులు వారి సంక్షేమం నిమిత్తం జిల్లా ఎస్పీకి వినతి పత్రాలు అందజేశారు. హెూం గార్డుల సంక్షేమం పట్ల ఇది వరకే జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ప్రత్యేక చొరవతో హెూం గార్డుల కుటుంబాల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రత్యేకంగా చేపట్టడం జరిగింది.అందులో భాగంగా

హెూం గార్డు కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన 20మంది విద్యార్థులకు, అలాగే సేవలో ఉండగానే మరణించిన హెూం గార్డుల పిల్లలకు ప్రతి ఒక్కరికీ ₹10,000 చొప్పున విద్యా సహాయ చెక్కులు నవీన్ జ్యువెలర్స్ యాజమాన్యం సహకారంతో అందజేశారు.

వర్షాకాల డ్యూటీలలో సౌకర్యార్థం రెయిన్ కోట్లు, జర్కిన్లు పంపిణీ చేశారు.

హెూం గార్డుల కోసం ఎవరూ చేపట్టని విధంగా ₹3 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురు హెూం గార్డుల కుటుంబాలకు ₹38లక్షల చొప్పున ఇన్సూరెన్స్ క్లెయిమ్ అందజేయడంలో సహాయాన్ని అందించారు. ఈ హెూంగార్డుల రైజింగ్ డే వేడుకలకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐలు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర చారి మృతికి

# కాంగ్రెస్,బిజెపి చేసిన ప్రేరేపిత హత్యనే

**బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బీసీ సంఘం ,ఎస్సీ సంఘం, మాల మహానాడు ,స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి ఈశ్వరాచారి మృతిపై రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. సాయి ఈశ్వర చారి మృతి బీసీలకు 42 శాతం బీసీలకు ఉద్యోగాలు రాజకీయ విద్యకు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చి మడమతిప్పిన దాని గురించి అదే విధంగా బిజెపి పార్టీ బీసీలకు 42 శాతం పార్లమెంట్లో నైన్త్ షెడ్యూల్ చేర్చడానికి పార్లమెంట్లో మాట్లాడకపోవడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ బిజెపి పార్టీల నిర్లక్ష్య కారణంగానే సాయి ఈశ్వర్ మనస్థాపనతో కిరోసిన్ పోసుకొని కాల్చుకోవడం జరిగినది కాలిన తర్వాత అక్కడ స్థానికులు గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగినది నిన్న సాయంత్రం నాలుగు గంటలకు సాయి ఈశ్వర్ మరణించడం జరిగినది ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామచందర్ అంజలి మాట్లాడుతూ సబ్బండ జాతిలలో ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి మాట్లాడుతూ అదేవిధంగా వలిగొండ మండల మాజీ జడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్,పల్సం రమేష్ మాట్లాడుతూ సాయి ఈశ్వర్ మృతి బాధాకరమని అతని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి, సిపిఎం జిల్లా నాయకులు గదాసు నరసింహ ,టిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసచారి, నానచర్ల రమేష్, లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజ్యాంగపరంగా మేమె ఎంతో మాకంతా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పబ్బు స్వామి, దాసోజు విఠలాచారి, సిహెచ్ వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, సందెయ్య, షాబుద్దీన్, మునుకుంట్ల అశోక్, సత్యనారాయణ రావు, శ్రీనివాస చారి, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు అంబేద్కర్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా రామన్నపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శంభలా ఆంజనేయులు, భాజా అశోక్,భాషామల్ల సంతోష్, నాగటి రవి, నాగటి లక్ష్మణ్, నాగటి రమేష్, కర్నె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు

**సమాన హక్కుల కోసం పోరాడిన అసమాననేత, రిజర్వేషన్ల, స్ఫూర్తి ప్రదాత**



**వరంగల్, అక్షిత బ్యూరో:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాశిబుగ్గ కేంద్రంలో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో జర్నలిస్టులు డాక్టర్ పాలడుగుల సురేందర్, పెండెల శ్రీనివాస్, కాశిబుగ్గ అంబేద్కర్ వాది జన్ను భాస్కర్ ల తో కలసి విజయ్ కుమార్ అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ..అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమానత్వం, న్యాయం, రిజర్వేషన్లు,హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ప్రతీ భారతీయుడికి ప్రేరణ, ఆయన ఆలోచనలు యువతలో మరింతగా వ్యాప్తి చెందాలని పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించి స్మరించుకున్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైన హర్షవర్ధన్



**వరంగల్, అక్షిత బ్యూరో:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 సంవత్సరాల జూడో సెలక్షన్స్ లో దేశాయిపేట ప్రభుతే పాఠశాలకు చెందిన విద్యార్థి జన్ను హర్షవర్ధన్ 25 కిలోల విభాగంలో ప్రథమ బహుమతి సాధించి డిసెంబర్ మూడో వారంలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నాడనీ. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర సాయి ప్రసాద్ అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో కూడా మంచిగా ప్రతిభ కనబరచాలని సూచనలు చేశారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు హర్షవర్ధన్ ను అభినందించారు.

# అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ తూర్పు నియోజకవర్గం బీజేపీ దేశాయిపేట మండలం 12వడివిజన్ లోని భారత రాజ్యాంగ రూపకర్త,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగావారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు.  మండల ఉపాధ్యక్షులు జన్ను.సుబ్రహ్మణ్యం బికే రాజు  ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిదుగా జిల్లా నాయకులు కొంతం.సంగీత్, జిల్లా చేనేత సెల్ కన్వీనర్, ముంద్రాతి.వెంకటేశ్వర్లు పాల్గొని ఘన నివాళులు అర్పించచారు. ఈ కార్యక్రమంలో మండల కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ గుప్తా, కందకట్ల.మల్లికార్జున్,వినోద్ కుమార్, నరేందర్,స్థానిక నాయకులు,అశోక్,మధు,దస్తగిరి,సారయ్య, కందికట్ల.వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తా

## బోగారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కునూరు సాయి కుమార్ గౌడ్





రామన్నపేట అక్షిత ప్రతినిధి: గ్రామ ప్రజల అభివృద్ధి, సంక్షేమం తన ఏకైక లక్ష్యమని బోగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కునూరు సాయి కుమార్ గౌడ్  తెలిపారు.ఈ సందర్భంగా బోగారం గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామం ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడమే తన ధ్యేయమని అన్నారు. "గ్రామ అభివృద్ధి మాటల్లో కాదు పనుల్లో కనబడాలనీ, రోడ్లు, తాగునీరు, డ్రై నేజీ, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాల అభివృ ద్ధికి ప్రాధాన్యత ఇస్తాననీ,ప్రతి ఇంటి సమస్య నా సమస్యనే భావించి పగలురాత్రులు పనిచేస్తాననీ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల కోసం స్వయంసహాయక ప్రణాళికలు, రైతుల కోసం మెరుగైన సదుపాయాలు తీసుకొస్తానని పేర్కొన్నారు.అభ్యర్థిగా నిలబడటం సేవా పరమార్థంతో నేనని, గ్రామప్రజల నమ్మకానికి తగినట్లుగా అహర్నిశలు శ్రమిస్తానని కునూరు సాయి కుమార్ గౌడ్  హామీ ఇచ్చారు. గ్రామస్థాయిలో జరిగే ప్రతి కార్యకలాపంలో పారదర్శకతను పాటిస్తూ, ప్రజలతో కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొని కునూరు సాయి కుమార్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ సేవలకు పురస్కారాలు

## జిల్లాలో ఉత్తమ సేవలందిస్తున్న హెూమ్ గార్డ్సకు ప్రశంసా పత్రాలు సీనియర్ హెూమ్ గార్డ్స్ కి సన్మానం



మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి: 63వ హెూమ్ గార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో హెూమ్ గార్డ్స్ కవాతు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ముఖ్య అతిథిగా హాజరై, అందరి కవాతును పరిశీలించారు. అనంతరం హెూమ్ గార్డ్స్ సంస్థ స్థాపన లక్ష్యాలు, వారి బాధ్యతలు మరియు సమాజ శాంతి%–%అభివృద్ధికి హెూమ్ గార్డ్స్ చేస్తున్న సేవలపై స్పష్టమైన, ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెూమ్ గార్డ్స్ వ్యవస్థ ప్రజల రక్షణ, భద్రత, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక కీలక రంగాల్లో అమూల్యమైన సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీతో ప్రజల మధ్య పనిచేస్తున్న హెూమ్ గార్డ్స్ కృషి పోలీస్ విభాగానికి అత్యంత బలమైన అండగా నిలుస్తుందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో 208 మంది హెూమ్ గార్డ్స్ ప్రజల భద్రత కోసం అంకితభావంతో పని చేయడం గర్వకారణమని తెలిపారు. హెూమ్ గార్డ్స్ సంక్షేమం, గుర్తింపు, ప్రోత్సాహం పెంపొందించడంలో ముందుండి పనిచేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ హెూమ్ గార్డ్స్ శివరాములు సుశీల లను ప్రత్యేకంగా శాలువ తో సన్మానించారు. హెూమ్ గార్డ్స్ వెల్ఫేర్ విభాగం ద్వారా చనిపోయిన హెూమ్ గార్డ్స్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు ు 15,000 చొప్పున నలుగురు కుటుంబాలకు, 20,000 ఒక కుటుంబానికి చెక్కులు అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 చొప్పున నలుగురికి, కూతురు వివాహానికి 5,000, మెరిట్ స్కాలర్షిప్ కింద 2,000 చొప్పున ఇద్దరికీ చెక్కులు అందించారు. ఉత్తమ సేవలందించిన 40 మంది హెూమ్ గార్డ్సకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అనంతరం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 208 మంది హెూమ్ గార్డ్సకు పేరు పేరున గిఫ్టులు మరియు స్వీట్స్ జ్ఞాపకంగా అందజేశారు. మహబూబ్ నగర్ హెూమ్ గార్డ్స్ సిబ్బంది మాట్లాడుతూ తమ సేవలను మొదటిసారిగా ఇంత పెద్ద స్థాయిలో గుర్తించి, సన్మానించినందుకు ఆనందం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, ఆర్ఎస్, ఇతర అధికారులు మరియు హెూమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు

## వినియోగించుకోండి: సీసీఐ పిలుపు

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిర్లిప్తత వద్దు

## ఓటు వజ్రాయుధం



నర్సంపేట అక్షిత ప్రతిని: గ్రామ పంచాయతీ ఎన్నికలలో పౌరులు నిర్లిప్తతను వీడి ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అలాగే డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు ఏ మాత్రం లొంగకుండా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి కోరారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (డీసీఐసీ) జిల్లా కార్యదర్శులు ఈగ సత్యనారాయణ, బెజ్జంకి ప్రభాకర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. నెక్కొండ మండలంలో శనివారం రెవెన్యూ, పోలీసు, ఉపాధ్యాయ వర్గాల భాగస్వామ్యంతో వినియోగదారుల సంఘాలు ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా నెక్కొండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజ్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ రవి, అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెడ్మాస్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి వారు మాట్లాడారు. విలువలకు కట్టుబడిన వ్యక్తులకే గ్రామ సారథ్య



బాధ్యతలు అప్పగించాలని విజ్ఞప్తి చేసిన వారు, సర్పంచ్ లేదా వార్డు మెంబర్లలో ఎవరూ నచ్చకపోయినా, ఓటు వేయకుండా ఇంటివద్ద ఉండరాదని, తప్పనిసరిగా పోలింగ్ స్టేషన్ కు వెళ్లి నోటా' (నోట) కైనా తమ ఓటు వేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం ప్రతినిధులు బోయిని వెంకటస్వామి, మైస వసంత, ఉపాధ్యాయులు భూలక్ష్మి, దయాకర్ రమేష్, నూరజ్, శ్రీనివాసచారి, అంగన్వాడీ టీచర్లు సుజాత, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# తుంగతుర్తి కేజీబీవి సబార్డినేట్‌ల నియామకాలు ఉండవా

**ఎమ్మెల్యే సూచనలే పట్టించుకోని ఎస్ఓ**

**ఎస్ఓ పాత్ర పై ఆరోపణలు తీవ్రతరం**

**ఎంఈఓ నోటిఫికేషన్‌కే పారదర్శకత ఎక్కడ**

**కొత్త దరఖాస్తుదారులు పిల్లలు వారి తల్లిదండ్రులు**



**నాగారం అక్షిత న్యూస్:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల నివాస పాఠశాలలో సిబ్బంది తొలగింపు – పునర్నియామక వ్యవహారం ప్రస్తుతం మండల వ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెల క్రితం పరిశుభ్రత లోపాలు, తరచూ గైరాజర్, పరస్పర కలహాలు, బాలికలకు ఇబ్బందులు కలిగే ప్రవర్తన వంటి అనేక ఆరోపణలు నేపథ్యంలో షేక్ నసీమా, మరియు దాసరి మమత అనే ఇద్దరు సబార్డినేటర్లను జిల్లా విద్యాశాఖ అధికారి స్వయంగా పాఠశాల పరిశీలన చేసిన అనంతరం వీధిలోనుండి తొలగించారు. పాఠశాల పరిశుభ్రత దారుణంగా ఉండడం, విద్యార్థులు సతమతం కావడం, మరుగుదొడ్ల పరిస్థితి శోచనీయంగా ఉండడం, ఎస్ఓ మరియు ఎంఈఓ సూచనలను పట్టించుకోకపోవడం, ఒకరు పై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ వాతావరణాన్ని అనారోగ్యకరంగా మార్చడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని రెండు దపాల షోకాజ్ నోటీసులు జారీ చేసి, చివరకి తొలగింపు నిర్ణయం తీసుకున్నారు. ఈ తొలగింపును ఆ సమయంలో పాఠశాల కమిటీ మరియు తల్లిదండ్రులు సంతృప్తి నిచ్చే నిర్ణయంగా భావించారు. అయితే పరిస్థితిలో పూర్తిగా మారిపోయేలా, తొలగింపుల తర్వాత ఎంఈఓ పత్రిక ప్రకటన ద్వారా రెండు ఖాళీల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించగా, దాదాపు 18 మంది అర్హులు దరఖాస్తులు సమర్పించారు. ఊడుగు శృతి, మంగళపెల్లి అంబిక వంటి నిరుద్యోగ మహిళలు విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేయాలన్న ఉద్దేశంతో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ను ఆశ్రయించగా, ఎమ్మెల్యే అధికారికంగా జిల్లా కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లకు లేక పంపి పారదర్శక నియామక ప్రక్రియ చేపట్టాలని, అర్హులైన కొత్తవారికి అవకాశం కల్పించాలని స్పష్టంగా సూచించారు. అయితే విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యే లేఖను పట్టించుకోకపోవడం మాత్రమే కాకుండా, దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన మహిళలను పాఠశాల నుంచి వెనక్కి పంపి, అఘోరవంగా మాట్లాడారని అభ్యర్థులు తెలిపారు. ఎమ్మెల్యే లేఖను కూడా పట్టించుకోకుండా అధికారులు వ్యవహరించడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తేస్తుంది. ఈ వ్యవహారంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే దరఖాస్తులు చివరి తేదీ అయిన అదే 20వ తేదీన, కొద్ది నెల క్రితం ప్రవర్తన సమస్యల కారణంగా తొలగించిన షేక్ హమీనా కే డిఇఓ కొనసాగింపు ఆర్డర్ జారీ చేశారని ఎస్ఓ తెలుపుతున్నారు. పోస్టులు ఖాళీగా లేని పరిస్థితులు ఎంఈఓ ఎందుకు నోటిఫికేషన్ ఇచ్చారు ? కొత్త అభ్యర్థులను ఎందుకు పిలిపించారు ? ప్రజా ప్రతినిధి రికమండేషన్ ను ఎందుకు పట్టించుకోలేదు ? నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన రోజే తొలగించిన వారిని మళ్లీ నియమించటం వెనుక ఏం జరుగుతోంది ? అన్న ప్రశ్నలు మండలంలో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి పాఠశాల ఎస్ఓ కూడా ఈ వ్యవహారంలో కీలక పాత్ర వహిస్తున్నారని ఆరోపణలు రావడం గమనార్హం. విద్యార్థులతో అమరేదాకా ప్రవర్తించడం, తల్లిదండ్రులను హెచ్చరించడం, అనధికారికంగా పాద సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం, ముడుపుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్న అనుమానాలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. దీంతో తల్లిదండ్రులు ఎస్ఓని వెంటనే బదిలీ చేయాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తొలగించిన వారినే మళ్లీ కొనసాగించడమే సరైతే, తొలగింపు ఎందుకు చేశారు? తొలగింపే సరైతే, మళ్లీ కొనసాగింపు ఎందుకు ఇచ్చారు? అనే ప్రశ్నలు ప్రస్తుతం ప్రజల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, ఆహార నాణ్యత, హాస్టల్ నిర్వహణ వంటి అంశాల్లో కీలకమైన సిబ్బందిని ఇలా గందరగోవల పరచడం వల్ల బాలిక నష్టపోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నియామకాల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తు తీసుకొని కూడా పాత సిబ్బందిని అనధికారికంగా వీధుల్లోకి పంపడం వెనుక రాజకీయ ప్రభావమా ? లేక ఆర్థిక లావాదేవీల ? అన్న అనుమానాలు విశ్లేషకుల మధ్య చర్చకు దారి తీస్తున్నాయి. ప్రజా ప్రతినిధి సూచనలను పట్టించుకోకుండా స్వేచ్ఛ రాజ్యంగా తీసుకున్న నిర్ణయాలు సరైనది కాదని రాజకీయ మేధావులు తెలుపుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలని, నోటిఫికేషన్ ప్రకారం కొత్త అభ్యర్థులకు న్యాయం చేయాలని, బాలికల భద్రతకు విఘాతం కలిగించే అధికారులపై చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు, దరఖాస్తుదారులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పారదర్శకత కోల్పోతున్న విద్యాశాఖ నిర్ణయాలు తుంగతుర్తి మండలం లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతున్నాయి.

# జోగిపేటలో అంబేద్కర్‌కు నివాళులు

**అందోల్, అక్షిత న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా జోగిపేట పట్టణంలో బిఆరెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అందోల్-జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి నాగభూషణం మాట్లాడుతూ ప్రజలందరికి సమాన హక్కులు మరియు స్వేచ్ఛ గా జీవించే హక్కును కల్పించిన మహొన్నత వ్యక్తి అంబేద్కర్ గారు అని కొనియాడారు. మనమందరం రాజ్యాంగ విలువలు కాపాడాలని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామా గౌడ్, బిఆరెస్ నాయకులు




మొగులయ్య, వీరభద్ర రావు, చాపల వెంకటేశం, సార శ్రీధర్, బిర్ల శంకర్, వుస నాగ రాజు, పత్ర సంతోష్, ఆకుల శంకర్, ధిలిప్ జైన్, శంకర్ రావు, పోచయ్య, పరిపూర్ణం, నర్సింలు, ఎండీ గోరె, రఫిక్, బబ్లూ, ఇమ్రాన్ ఖాన్, డి. శివ, జగదిష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆత్మకూర్ టౌన్.మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులైన జన్నాయికోడె సప్న ఆత్మకూర్, కట్టెకోల సుశీల కొరటికల్, కొంగరి రాజు కప్రాయి పెల్లి, కూరెళ్ళ మమత కూరెళ్ళ, ఎర్ర లింగారెడ్డి లింగరాజు పల్లి, వట్టెపు శ్రీనివాస్ మోదుబాయి గూడెం, అంబోజు ధనమ్మ మొరిపిరాల, సుబ్బురు స్రవంతి పల్లెపాడు, తండా మంజుల పల్లెర్ల, దయ్యాల మాధవి పారుపల్లి, నాగుల సత్యనారాయణ పోతిరెడ్డిపల్లి, చిరుకూరి పాపయ్య పుల్లయ్య గూడెం, మహమ్మద్ నయం రాఘవపురం, తాళ్ల పెల్లి లక్ష్మి రహీంఖాన్ పేట, సారగండ్ల చలమయ్య సారగండ్ల గూడెం, పన్నాల వనజ సింగారం, బండ శీను టి రేపాక, బద్దుల శారద తుక్కాపురం, వీరికి కేటాయించిన గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని,వార్డ్ మెంబర్లకు సైతం ఓటు వేసి గెలిపించాలని అన్నారు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా ముందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు, వీరితోపాటు వార్డు మెంబర్లకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తొర్ర విష్ణు ఓబిసి మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య ఓబీసీ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్ సిపిఎం సీనియర్ నాయకుడు రచ్చ గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం నుండి హైవే వరకు బిటి రోడ్డు నిర్మాణానికి కృషి



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్ర పరిధిలో లింగరాజు పల్లి గ్రామ అభివృద్ధి కోసం బిజెపి, బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ లింగరాజు పల్లి గ్రామం నుండి హైవే వరకు బీటీ రోడ్డు నిర్మాణం,గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ప్రతి వార్డుకు సిసి రోడ్డు, గ్రామంలో శివాలయం రామాలయం గుడి నిర్మాణం..గ్రామంలో మౌలిక సదుపాయాలపై ప్రతినెల గ్రామసభ నిర్వహించి అభివృద్ధిపై అడుగులు వేసే దిశగా చర్యలు తీసుకుంటానని, నిరుపేదలకు అండగా ఉంటానని గ్రామానికి వచ్చే ముఖ్యమైన రహదారులపై రెండు ఆర్చీలు నిర్మాణం..నన్ను నమ్మి నాకు కేటాయించిన కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా చేస్తానని.మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే నా ప్రధాన కర్తవ్యం అన్నారు..నాతోపాటు వార్డు అభ్యర్థులను గెలిపించాలని ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు...

# ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



వలిగొండ/ అక్షిత న్యూస్: ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని మండల పరిధిలోని నాతాళ్ల గూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొడె లలిత ఐలయ్య అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు. స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సరాఫ్ పల్లి సర్పంచ్ ఏకగ్రీవం



అందోల్, అక్షిత న్యూస్ : చౌటకూర్ మండలం సరాఫ్ పల్లి గ్రామపంచాయితీ ఏకగ్రీవం అయ్యింది.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామచంద్ర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ స్థానానికి మూడు నామినేషన్స్ దాఖలు కాగా బిఆర్ఎస్ మరియు ఇండిపెండెంట్ అభ్యర్థి విత్ డ్రా చేసుకోవడంతో యునానిమస్ గా రామచంద్రారెడ్డి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సరాఫ్ పల్లి గ్రామానికి గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని, గ్రామంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి





వలిగొండ /అక్షిత న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు అంజయ్య మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్, బేడ బుడగ జంగాల నాయకులు మత్తు రాములు, మల్లేష్, పోలేపాక సత్యనారాయణ, కూచిమల్ల భగవంతు, మల్లం నరేష్, కూచిమల్ల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల్లో అధిక వసూళ్లు చేస్తే చర్యలు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్





వనపర్తి, అక్షిత ప్రతినిధి: మీసేవ కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమించి ప్రజలు, రైతులు, విద్యార్థుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం ఈడీయం వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 72 మీసేవ కేంద్రాల నిర్వహకులు నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు. అలా కాదని నిబంధనలు అతిక్రమించి ప్రజలు, రైతులు, విద్యార్థుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు వసూళ్లకు పాల్పడి మీ సేవ కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. మీసేవ కేంద్రాల నిర్వహకులు తమ కేంద్రాలకు వచ్చే రైతులతో సహృదయంతో మెలిగి వారికి మంచి సేవలు అందించాలన్నారు. ప్రతి మీ సేవ కేంద్రంలో రేట్ చార్ట్( ధరల పట్టిక ) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. త్వరలోనే ఈడీఎం ఆధ్వర్యంలో బృందాలు ఏర్పాటు చేసి మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ఎక్కడైనా నిబంధనలను విరుద్ధంగా వసూళ్లు చేస్తున్నట్లు తేలితే మీ సేవ రద్దు చేయడమే కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్వాహకులు సమయపాలన పాటిస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డిఎం, మీసేవ కేంద్రాలు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో కాంగ్రెస్‌కు ఏకగ్రీవ విజయాలు

**మూడు గ్రామ పంచాయతీల్లో పట్టు**

**దేవుని తండాలో సర్పంచ్, ఉప సర్పంచ్‌తో సహా వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నిక**

**పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి అభినందనలు**




నర్సంపేట అక్షిత ప్రతినిధి: వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని నెక్కొండ మండలంలో కాంగ్రెస్ పార్టీకి అరుదైన విజయం దక్కింది. కీలకమైన మూడు గ్రామ పంచాయతీలలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులకు సంపూర్ణ ఏకగ్రీవ మద్దతు తెలిపారు. చిన్న కోర్పోలు నుంచి భద్రు, వెంకటి నాయక్ తండా నుంచి మాలు, దేవుని తండా నుంచి బానోత్ వాగ్య నాయక్ సర్పంచ్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దేవుని తండా గ్రామ పంచాయతీలో ఈ విజయం మరింత ప్రత్యేకమైనది. ఇక్కడ సర్పంచ్‌గా బానోత్ వాగ్య నాయక్, ఉప సర్పంచ్‌గా అపావత్ బాలు ఏకగ్రీవంగా ఎన్నికవగా, వార్డు సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం విశేషం. ఫస్ట్ వార్డు నుంచి బానోత్ చత్రు, రెండో వార్డు నుంచి బానోతు స్వామి నాయక్, నాలుగు వార్డు నుంచి గుగులోత్ శంకర్, ఐదో వార్డు నుంచి గూగులోత్ శాంతి, ఆరో వార్డు నుంచి పాల్త్య సునీత, ఏడు వార్డు నుంచి వాంకడో పద్మ, ఎనిమిదో వార్డు నుంచి మూడు వాల్కి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఎన్నికైన నూతన సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులను అభినందించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిబద్ధతతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఏకగ్రీవ విజయాలు ప్రజలకు కాంగ్రెస్ నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని తెలియజేస్తున్నాయని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల అభ్యున్నతి, ప్రజా సంక్షేమాన్ని కోరుకునే నాయకత్వానికే ప్రజలు ఏకగ్రీవ తీర్పునిచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లవ్ తిరుమల చౌహన్, ఆవుల శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యువ ఆర్చర్లు అద్భుత ప్రతిభ

**క్రీడాభివృద్ధికి ప్రత్యేక కృషి**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**69వ జాతీయ ఆర్చరీ చాంపియన్షిప్‌లో మొదటి స్థానంలో నిలిచిన మహబూబ్ నగర్ అండర్ 14 క్రీడాకారులు**





మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వారణాసిలో జరిగిన అండర్-14, 69వ జాతీయ ఆర్చరీ చాంపియన్షిప్‌లో మహబూబ్ నగర్ జిల్లా యువ ఆర్చర్లు అద్భుత ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి, , బంగారు పతకాలు సాధించిన సందర్భంగా, ఎమ్మెల్యే వారిని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మహబూబ్ నగర్ నుండి దేశ స్థాయిలో ప్రతిభ ప్రదర్శించినందుకు మాకు గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు, ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం తరపున నేను కృషి చేస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే యువ క్రీడాకారులను ఆత్మీయంగా మాట్లాడి, వారి విజయాలకు శుభాకాంక్షలు తెలుపుతూ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఆర్చరీ కోచ్ జ్ఞానేశ్వర్, ఆర్చరీ క్రీడాకారులు జి. సమీక్ష , శార్వాణి, డి.సమీక్ష , ఇషా సిద్దిఖి, సాయి మనీశ్వర్, శ్రావణి, కృతిక్ శ్రీవాత్సవ, స్మృతి సన్నిబా తదితరులు పాల్గొన్నారు.